ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:22.04.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణ లక్ష్యంతో తమ ప్రతీ ప్రయత్నాన్ని అనుసంధానించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సివిల్ సర్వెంట్లకు పిలుపునిచ్చారు.

2. తమిళనాడులో ఒకే దశలో పశ్చిమ బెంగాల్ లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు రేపు జరగనున్నాయి.

3. దేశంలో చమురు, గ్యాస్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈ రాత్రి లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది.

---------------------------------

**PM - CIVIL SERVANTS**

అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణ లక్ష్యంతో తమ ప్రతీ ప్రయత్నాన్ని అనుసంధానించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సివిల్ సర్వెంట్లకు పిలుపునిచ్చారు. వారికి రాసిన ఒక లేఖలో మోదీ... ఇటీవల ముగిసిన కర్మయోగి సాధన సప్తాహంలో సివిల్ సర్వెంట్లు ఉత్సాహంగా పాల్గొన్నందుకు వారిని అభినందిస్తూ, వారం రోజుల పాటు జరిగిన ఈ విద్యా ఉత్సవం దేశవ్యాప్తంగా ఉన్న సివిల్ సర్వెంట్లను ఒకచోట చేర్చిందని అన్నారు. నిరంతర అభ్యసనం పట్ల నిబద్ధత ఒక సానుకూల శక్తికి మూలమని తాను అనుభవపూర్వకంగా తెలుసుకున్నానని ప్రధానమంత్రి అన్నారు. ఎప్పటికప్పుడు తమను తాము నవీకరించుకోవడం, నైపుణ్యాలను

పెంచుకోవడం ఇకపై ఐచ్ఛికం కాని యుగంలో ప్రపంచం జీవిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మార్పు వేగం మరింత పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ముందుండాలంటే నిరంతర అభ్యసనానికి కట్టుబడి ఉండటమే ఏకైక మార్గమని మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దం గొప్ప సవాళ్లతో పాటు అవకాశాల కాలం అని, పోకడలు ప్రతిరోజు మారుతున్నాయని, కొత్త సాంకేతికతలు ఆవిర్భవిస్తున్నాయని, ఆవిష్కరణలు జరుగుతున్నాయని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

-----------------------------

**TN, WB - POLLING**

తమిళనాడులో ఏక దశలో పశ్చిమ బెంగాల్ లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు రేపు జరగనున్నాయి. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దశలో పోలింగ్ జరగనుంది. పశ్చిమ బెంగాల్‌లో రేపు 16 జిల్లాల్లో ఉన్న 152 స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ దశలో 1,478 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ఈ నెల 29న జరుగుతుంది.

**NSD**

-----------------------------

**TN-ELECTION PREPAREDNESS**

తమిళనాడులో పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని 33 వేల 133 ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 75 వేల 64 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 5 కోట్ల 73 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుంటారని తెలిపారు.

మొదటిసారి ఓటు వేయనున్న 14 లక్షల మందికి స్వాగతం పలుకుతూ, ఓటింగ్‌ను ఒక చిరస్మరణీయ అనుభూతిగా మార్చేందుకు ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకుందని అన్నారు. 249 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 345 మహిళా నిర్వహణ పోలింగ్ కేంద్రాలు, 71

దివ్యాంగుల నిర్వహణ పోలింగ్ కేంద్రాలు, 79 యువత నిర్వహణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం లక్షా 60 వేల 418 బ్యాలెట్ యూనిట్లు, 75 వేల 64 కంట్రోల్ యూనిట్లు, అదే సంఖ్యలో **VVPAT** యంత్రాలను ఉపయోగించనున్నట్లు కూడా తెలిపారు.

**S/B – ARCHANA PATNAIK**

**NSD**

------------------------------

**BJP-ECI DELEGATION:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసినట్లుగా చెబుతున్న అనుచిత వ్యాఖ్యలపై సీనియర్ నేతలు నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్  అరుణ్ సింగ్లతో కూడిన బిజెపి ప్రతినిధి బృందం ఈరోజు ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను డిమాండ్ చేసిన బృందం, దేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలని కోరింది. సమావేశం అనంతరం మీడియాలో మాట్లాడిన రిజిజు, దేశంలో ఏదైనా రాజకీయ పార్టీ ఇటువంటి భాషను ఉపయోగిస్తే అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన నీచమైన చర్య అని, ఇది అనేక విధాలుగా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని కమిషన్‌కు విన్నవించినట్లు తెలిపారు.

మల్లికార్జున్ ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని బృందం డిమాండ్ చేసిందని, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. మరోవైపు, బిజెపి నేత నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి స్థాయి వ్యక్తి ఇటువంటి ఖండించదగిన పదజాలాన్ని ఉపయోగించడాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**REV. INTER-MINISTERIAL BRIEFING**

దేశంలో చమురు, గ్యాస్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పశ్చిమ ఆసియా సంక్షోభంపై ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో ఎల్‌పిజి, పిఎన్‌జి, పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుందని చెప్పారు. గృహ వినియోగ ఎల్‌పిజి సరఫరా సాధారణంగా ఉందని, నిన్న 45 లక్షలకు పైగా బుకింగ్‌లు నమోదయ్యాయని, సుమారు 51 లక్షల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్లు పంపిణీ చేశామని ఆమె తెలిపారు.

**BYTE - SUJATA SHARMA**

**NSD**

-----------------------------

**GADKARI- SAVE EARTH CONCLAVE**

రైతులను కేవలం ఆహార ప్రదాతలుగానే కాకుండా, ఇంధన ఉత్పత్తిదారులుగా కూడా బలోపేతం చేయాలని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'సేవ్ ది ఎర్త్ కాన్క్లేవ్' రెండవ ఎడిషన్‌లో ప్రసంగిస్తూ గడ్కరీ... రీసైక్లింగ్, బయో-ఎనర్జీ ఉత్పత్తి ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చడం ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి చెప్పారు. నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నదుల అనుసంధాన ప్రాజెక్టులతో సహా నీటి వనరుల సరైన నిర్వహణ - వరదలు, కరువులు రెండింటినీ ఎదుర్కోవడంలో సహాయపడుతుందని మంత్రి అన్నారు. కాలుష్యాన్ని, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఇథనాల్, సిఎన్‌జి, ఎలక్ట్రిక్ మొబిలిటీ వంటి పర్యావరణ అనుకూల, ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించాలని గడ్కరీ పిలుపునిచ్చారు.

**NSD**

-----------------------------

**REV.RAJNATH-BERLIN**

భారత్, జర్మనీల మధ్య సంబంధాలు కాలక్రమేణా క్రమంగా బలపడ్డాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు చెప్పారు. జర్మనీలోని బెర్లిన్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారత్-జర్మనీలు కేవలం రాజకీయ వ్యూహాత్మక సంబంధాలనే కాకుండా, కళలు, సంస్కృతిని కూడా ఎంతో ఉత్సాహంతో పంచుకుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడిన ఇరు దేశాల మధ్య అధికారిక దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదికి 75 ఏళ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

**NSD**

-----------------------------

**CENSUS---SELF-ENUMERATION**

దేశంలో జరుగుతున్న 2027 జనాభా గణన మొదటి దశలో ఇప్పటివరకు 26 లక్షల కంటే ఎక్కువ కుటుంబాలు 'స్వీయ-గణన' (Self-Enumeration) సదుపాయాన్ని వినియోగించుకున్నాయి. జనాభా గణనలో డిజిటల్ చొరవ పట్ల పౌరుల భాగస్వామ్యం పెరుగుతుండటానికి ఇది నిదర్శనమని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా పేర్కొన్నారు. తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా అందించడం ద్వారా, ఈ కుటుంబాలు దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడానికి వేగవంతమైన, తెలివైన అత్యంత అనుకూలమైన మార్గాన్ని ఎంచుకున్నాయని వెల్లడించారు.

**NSD**

-----------------------------

**EVE IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------------

**REV. IMD - WEATHER**

రానున్న రెండు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. రాబోయే రెండు మూడు రోజుల పాటు హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఒడిశాలలో రాత్రుళ్లు వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా, రేపు మధ్య మహారాష్ట్రలో ఉరుములతో కూడిన వడగళ్ల వాన కురుస్తుందని కూడా ఐఎమ్‌డి పేర్కొంది.

**NSD**

-----------------------------

**SHUKLA DP-I 22-04-2026**

**REV. PM - CIVIL SERVANTS (WITH VC)**

Prime Minister Narendra Modi has called upon civil servants to align their every effort with the goal of building a developed India. In a letter to the civil servants of the country, Mr Modi recognised their commitment to continuous learning and
capacity building. Congratulating the civil servants on their enthusiastic participation in the recently concluded Karmayogi Sadhana Saptah, he said that this week-long festival of learning brought together Civil Servants across the country. A report:

**V/C-AKSHIT/ANKIT(ENG/HIN)**

**The Prime Minister said that he has experienced that commitment to continuous learning is a source of positive energy. He said that the world is living in an era where keeping oneself updated and upskilled is no longer optional. Mr Modi stated that the pace of change will only increase in future and committing oneself to constant learning is the only way to be ahead of the curve. The Prime Minister added that the 21st century is a time of great challenges as well as opportunities and trends are changing every day, new technologies are emerging and innovations are constantly happening. He said that our citizens and the world have great expectations from our nation. Mr Modi emphasised that the government's services and work culture are tuned to make the maximum out of this historic era. He urged the civil servants to make learning a lifelong habit through the use of**

**platforms such as the iGOT Karmayogi platform is important in this regard.**

**AKSHIT/1345**

**SHUKLA::JATIN DP-I**
**22.04.2026**
**TN-ELECTION PREPAREDNESS**

Chief Electoral Officer of Tamil Nadu, Archana Patnaik, has said that all arrangements have been taken to ensure fair and peaceful polling process in Tamil Nadu tomorrow. Addressing the media today after reviewing the preparations, she said that the total number of 5.73 crore voters will exercise their franchise in 75 thousand 64 polling stations established across 33,133 locations in the state.

Welcoming the 14 lakh first time voters, Mrs Patnaik said that the Election Commission has taken enough steps to make the voting a memorable one. The Election Commission has introduced several specialized polling stations to enhance the voting experience, such as 249 Model Polling Stations, 345 All-Women Managed Polling Stations, 71 PWD (Persons with Disabilities) Managed Polling Stations and 79 Youth-Managed Polling Stations.

She also said that a total number of one lakh 60 thousand,418 Ballot Units, 75 thousand 64 Control Units, and equal number of VVPAT machines shall be used tomorrow.

Elaborating upon the process Mrs. Patnaik said that Strict enforcement of the Model Code of Conduct has led to the interception of approximately thousand,262 crore rupees, with actual seizures totalling 543 crore rupees. She confirmed that the FIRs have been lodged in all cases where seizures occurred, with legal action taken under appropriate sections. In the digital sphere, she said that the monitoring cell has been proactive, resulting in social media platforms blocking 2,180 URLs for violations

**[Voice Byte Archana Patnaik CEC]**

***This is to request all voters to come and cast their vote in their respective polling stations. All facilities, have been provided in the station, in the polling locations and stations, to ensure that it is a pleasant experience for all voters facilities, such as drinking water sanitation, Ah, shades. Shamayana accessibility to rpwd voters. Benches for elderly people. All such facilities have been***

***kept in place.***

**R. CHIDAMBARANATHAN/CHENNAI/MAIL/1327 HRS**

**BS EP-II 22-04-2026**

**EVE IPL**

In IPL Cricket, Lucknow Super Giants will face Rajasthan Royals at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow today. The match will start at 7:30 PM. Sun Risers Hyderabad defeated Delhi Capitals by 47 runs in Hyderabad last night.

**PARAS/NET/CB/1545 HRS**

**BS EP-I 22.04.2026**

**REV. INTER-MINISTERIAL BRIEFING**

The Government today said that uninterrupted supply of oil and gas is being ensured in the country. Addressing the inter-ministerial briefing in New Delhi on the West Asia conflict, Joint Secretary in the Ministry of Petroleum and Natural Gas Sujata Sharma said that the government has taken effective steps to ensure normal supply of LPG, PNG, petrol and diesel in the country. She added that the supply of domestic LPG is normal and over 45 lakh bookings were registered yesterday and around 51 lakh domestic LPG cylinders were delivered. She also highlighted that over eight thousand tonnes of commercial LPG were sold yesterday.

**(BYTE - SUJATA SHARMA)**

Joint Secretary in the Department for Promotion of Industry and Internal Trade, DPIIT Nidhi Kesarwani also highlighted the measures taken by the government amidst the West Asia crisis. She added that under the Petroleum and Explosive Safety Organisation, the Department has issued multiple activities and facilitative orders to ensure uninterrupted supply of fuel and gas. She said that under the compressed and natural gas and biogas, the process of giving license to dispensing stations has been expedited. Ms Nidhi also said that out of 467 applications, final licenses have been granted in 157 cases related to dispensing stations. She said, in addition, 41 biogas cylinder filling and storage plants have been granted

approval.

**(BYTE - NIDHI KESARWANI)**

**BS EP-I 22.04.2026**

**GADKARI- SAVE EARTH CONCLAVE**

Road Transport and Highways Minister Nitin Gadkari today emphasized that farmers should be empowered not just as food providers, but also as energy producers. Mr Gadkari said this while addressing the second edition of Save the Earth Conclave in New Delhi. Addressing the event, the Union Minister stressed the importance of converting waste into wealth through recycling and bio-energy production. Emphasising water conservation, the Minister said proper management of water resources, including river-linking projects, can help tackle both floods and droughts. Mr Gadkari also called for promoting green and alternative fuels such as ethanol, CNG and electric mobility to reduce pollution and cut import dependence.

**(BYTE- GADKARI)**

Mr Gadkari noted that climate change and environmental degradation pose serious challenges to human life, and stressed that immediate action is needed to protect the planet. He underscored that combating climate change is one of the main agenda of the government. He said that environmental protection requires practical solutions and collective efforts and urged the citizens to adopt sustainable practices to safeguard the future.

**<><><> VISHNU/1822 HRS**

**SHUKLA DP-I 22-04-2026**
**REV. IMD - WEATHER**

**India Meteorological Department (IMD) has issued yellow alert for heatwaves over the national capital during the next two days**. The Met Department forecast heatwave conditions over Haryana

Chandigarh, Punjab, Uttar Pradesh, Madhya Pradesh and Chhattisgarh during the next two days. Similar conditions are also expected over Odisha, Rajasthan and Gangetic West Bengal. According to IMD, Haryana, Chandigarh, Delhi and Odisha are expected to experience warm night conditions for next two to three days.  Meanwhile, IMD has also predicted thunderstorms accompanied by hailstorms over Madhya Maharashtra tomorrow.

**ADITYA/SAMARTH/1323**